www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY NEWS PAPER

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

బుధవారం

01-02-2023

సంపుటి - 07,

సంచిక-247

పేజీలు - 4

వెల రూ. 5/-

ఎడిటర్ : పృద్విరాజ్. జి

9581442622

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## కోవర్ట్ వెంకటరెడ్డి



2వ పేజీలో...



# నేడు లోక్‌సభ ముందుకు వార్షిక బడ్జెట్

## పేదరిక రహిత భారత్ నిర్మాణమే లక్ష్యం..

మరోమారు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలమ్మ ● జనాకర్శక బడ్జెట్ ఉంటుందన్న అంచనాలు ● ఐటి మినహాయింపులపై వేతన జీవుల ఆశ

- భారత బడ్జెట్‌పై ప్రపంచ దేశాల దృష్టి
- ఆర్థిక సంక్షోభల నేపథ్యంలో మన బడ్జెట్ ఆశాకిరణం
- అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధం
- సమావేశాల్లో ఆరోగ్యకరమైనచర్చకు స్వాగతం
- పార్లమెంట్ వద్ద మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొనడంతో అందరి దృష్టి భారతదేశ బడ్జెట్‌పై ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఆర్థిక సంక్షోభం వేళ మన బ్జడెట్ ప్రపంచానికే ఆశాకిరణ 2వ పేజీలో...

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

- స్థిరమైన ప్రభుత్వంతో సుస్థిర అభివృద్ధి
- ఆర్టికల్ 370 నుంచి ట్రిపుల్ తలాక్ వరకు స్థిర నిర్ణయాలు
- రానున్న 25 ఏళ్లు అమృతకాలంగా మరింత ముందుకు
- అవినీతిరహిత దేశం కోసం భారత్ అడుగులు
- దేశ నిర్మాణంలో యువ, మహిళా శక్తిదే కీలక పాత్ర
- ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ నిర్ణయాలు
- ప్రభుత్వంలో పెరిగిన జవాబుదారీ తనం
- 2047 నాటికి సువర్ణ భారత్ నిర్మాణం
- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం



**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న భారత్ పై ప్రపంచదేశాలన్నీ ఆధారపడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. సుస్థిరమైన ప్రభుత్వం కారణంగానే దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని అన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలు చేపట్టాక ఉభయసభలనుద్దేశించి తొలిసారి ప్రసంగించారు. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌తో ఆధునిక భారత నిర్మాణం జరుగుతోందని అభిప్రాయ పడ్డారు. పేదలు లేని భారత్ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న ఆమె.. యువ, 3వ పేజీలో...

## పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ

- ప్రపంచదేశాలతో పోలిస్తే మెరుగైన స్థానలో భారత్
- 2023-24లో 6-6.8శాతం ఆర్థిక వృద్ధిరేటు ఉండొచ్చు
- రానున్న ఏడాదిలో 7శాతం వృద్ధిరేటు అంచనా వేశాం
- భారత ఆర్థిక వ్యవస్థపై అధికధరలు, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం
- భారత్‌లో తగినంతగా విదేశీ మారకద్రవ్యం
- కరోనా సంక్షోభం నుంచి వేగంగా కోలుకున్న ఆర్థిక వ్యవస్థ
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన
- పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి



**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023-24లో ఆర్థిక వృద్ధిరేటు 6-6.8శాతం ఉండే అవకాశం ఉందన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో 7 శాతం వృద్ధిరేటు అంచనా వేశామని, కాని అతి కాస్త తగ్గే అవకాశం ఉందన్నారు. అధికధరలు, ఉక్రెయిన్ యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపాయన్నారు నిర్మలా సీతారామన్. రూపాయి విలువ 3వ పేజీలో...

## రాష్ట్రంలో దుర్మార్గ పాలన

డబుల్ ఇళ్లను పేదలకు ఇవ్వకుండా తాత్సారం

పేదల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఎమ్మెల్యే

మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి అరెస్ట్



**హనుమకొండ,జనవరి31(సమసమాజం):** రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతోందని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డు పెట్టుకుని ఎవరూ మాట్లాడలేని పరిస్థితి కల్పించిందన్నారు. రాష్ట్రంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇండ్లు నిర్మించి ఐదారేళ్లు పూర్తవుతున్నా అర్హులకు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండలోని అంబేద్కర్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయినా ఇవ్వకపోవడంతో దాదాపు 300 కుటుంబాలు మురికి కూపాల్లో ఉన్నాయన్నారు. ఇండ్లు లేనివారిని చూస్తే తనకు బాధ వేసిందని, అందుకే లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించే వరకూ అక్కడే ఉండాలనిపించిందన్నారు. ఉదయం లబ్ధిదారులతో మాట్లాడుతామని అక్కడే పడుకున్న తనను మావోయిస్టు, బందిపోటులా పోలీసులు అరెస్ట్ చేశారని ఆకునూరి మురళి ఆరోపించారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై ఫిర్యాదు చేస్తానన్నారు. 2వ పేజీలో...

## హైదరాబాద్‌లో మరోసారి ఐటీ రైడ్స్ కలకలం

వసుధ ఫార్మా, పెట్రో కెమికల్ సంస్థలో సోదాలు

40 ప్రాంతాల్లో 50 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు

**హైదరాబాద్,జనవరి31(సమసమాజం)** : తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రైడ్స్ సర్వసాధారణమయ్యాయి. ప్రతి నెలలో ఏపీ, తెలంగాణలోని ప్రముఖ నగరాల్లో ఈ సోదాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో మంత్రి మల్లారెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ గాయత్రి రవి, పలు షాపింగ్ మాల్స్, వంశీరామ్ బిల్డర్స్, ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ, పలు కెమికల్ కంపెనీల్లో, పలు రియల్ ఎస్టేట్ కంపెనీల్లో ఐటీ అధికారుల రైడ్స్ జరిగాయి. 2వ పేజీలో...

## టాప్-10 సంపన్నుల జాబితా నుంచి అదానీ ఔట్

క్షీణిస్తూ వస్తోన్న అదానీ సంపద



**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** ఆసియా కుబేరుడు గౌతమ్ అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం కొనసాగుతుండటంతో సంస్థ చైర్మన్ అదానీ సంపద క్షీణిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రపంచ సంపన్నుల టాప్?-10 జాబితాలో స్థానాన్ని కోల్పోయారు. బ్లూమ్?బర్గ్? బిలియనీర్స్? ఇండెక్స్? ప్రకారం.. 2023 జనవరి 31 నాటికి గౌతమ్? అదానీ సంపద 84.4 బిలియన్? డాలర్లుగా ఉంది. ప్రపంచంలోనే అత్యధిక ధనవంతుడిగా బెర్నార్డ్? ఆర్నాల్ట్? కొనసాగుతున్నారు. ఆయన నెట్? వర్త్? 189 బిలియన్? డాలర్లు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, ట్విట్టర్? ఓనర్? ఎలాన్? మస్క్? రెండో 2వ పేజీలో...

## ఆస్పత్రి లేదు... అతి గతి లేదు

ఎఐసిసి కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

ఎల్బీనగర్ టీమ్స్ ఆసుపత్రి స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ ప్రతినిధులు

- కిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి తట్టెడు మట్టి తీయలేదు
- ఫ్రూట్స్ మార్కెట్ నిర్మాణంలో అవినీతి : రాంరెడ్డి



**హైదరాబాద్, జనవరి 31 (సమ సమాజం):** రైతులను, ట్రేడర్స్‌ను నడి రోడ్డున పడేసి ఆసుపత్రి కడుతామని చెప్పిన ప్రభుత్వం అతి గతి లేదని కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రి కడుతామని హుటాహుటిన ఫ్రూట్స్ మార్కెట్‌ను ఎత్తివేసి కిమ్స్ ఆస్పత్రిని నిర్మాణం చేపడుతామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పి, భూమి పూజ చేసిన బీఆర్ఎస్ ప్రభు 2వ పేజీలో...

## తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు శుభవార్త



పీఆర్సీ అమలుచేయనున్న ప్రభుత్వం

త్వరలో ప్రకటిస్తామన్న జెన్కో ట్రాన్స్కో సీఎండీ దేవులపల్లి 2వ పేజీలో...

## ఎవరి పాలన అరిష్టమో ప్రజలే చెప్పాలి

- చేరదీసి పెద్ద చేసిన పార్టీపైనే విమర్శలా
- ఈటెల తీరు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్లుంది
- బిజెపి పాలనలో ప్రజలకు ధరల మోత
- మోడీ ఎవరికి దేవుడో బండి సంజయ్ చెప్పాలి
- జమ్మికుంట సభలో విరుచుకు పడ్డ మంత్రి కెటిఆర్



**హుజూరాబాద్,జనవరి31(సమసమాజం):** సీఎం కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టమని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ ఘాటుగా స్పందించారు. ఈటల నీకిది తగునా అని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని, మాట్లాడారు. సరిగ్గా 14 నెలల కిందట ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించారు. ఆయన ఎన్నో మాటలు చెప్పారు. అమిత్‌షాను తీసుకువస్తా.. నిధుల వరద పారిస్తాం, హుజూరాబాద్‌ను మార్చేస్తాం అన్నారు. పైనో ఇంజిన్ ఉన్నది, బండి సంజయ్ అనే ఇక్కడో ఇంజిన్ ఉన్నది. ఇద్దరం కలిసి పోడిచేస్తాం.. హుజూరాబాద్‌లో ఇదివరకు జరగని అద్భుతాలు అన్ని చేస్తామని చాలామాటలు చెప్పారు. రూ.3వేల పెన్షన్ ఇస్తామన్నరు. నిధుల వరద పారిస్తామని చెప్పారు. ఒక్క పైసా ఢిల్లీ నుంచి వచ్చిందా? అని ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు. మాటలు కోటలు దాటుతయ్.. చేతలు మాత్రం కడప దాటయ్. ఎన్నికల్లో బాగా నరికారని అంటూ కేటీఆర్ మండిపడ్డారు. హుజూరాబాద్ లో ఏదో చేస్తామని బీజేపీ కబుర్లు చెప్పిందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఈటల రాజేందర్‌ను హుజూరాబాద్‌కు పరిచయం చేసింది కేసీఆర్ 2వ పేజీలో...

## త్వరలోనే ఏపీ రాజధానిగా విశాఖపట్నం




- త్వరలో తాను కూడా అక్కడికే..
- ఏపీ రాజధానిపై సీఎం జగన్ సంచలన ప్రకటన
- మార్చిలో విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్ వన్‌గా ఏపీ
- గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రి జగన్

**అమరావతి,జనవరి31(సమసమాజం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అనే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సంచలన ప్రకటన చేశారు. త్వరలోనే విశాఖపట్నం ఏపీ రాజధానిగా మారబోతోందన్నారు. తాను కూడా అక్కడికే షిఫ్ట్ అవుతున్నట్లు ప్రకటించారు సీఎం జగన్. మార్చిలో విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు వ్యాపార వేత్తలు, పెట్టుబడిదారులు రావాలని ఆహ్వానించారు సీఎం జగన్. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతు న్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు ముఖ్య మంత్రి జగన్. వరుసగా మూడు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. పారిశ్రామిక వేత్తల నుంచి ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈర్యాంకులు ఇచ్చారని తెలిపారు సీఎం. ఇప్పటికే 6 పోర్టులు రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, అదనంగా 3 పోర్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మూడు ఇండస్ట్రియల్ కారిడర్లు ఉన్నాయన్నారు. పరిశ్రమలకు అనుమతుల విషయంలో సింగిల్ డెస్క్ విధానం అమల్లో ఉందని, 21 రోజుల్లో అనుమతులు ఇస్తున్నామని తెలిపారు సీఎం జగన్. వివిధ ఉత్పత్తులకు సంబంధించ తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్న ఆయన.. విశాఖపట్నం 2వ పేజీలో...

## రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

ముర్ము ప్రసంగాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్, ఆప్

**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ ఉభయసభల సభ్యులను ఉద్దేశించి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెంట్రల్‌హాల్‌లో ప్రసంగించారు. రాష్ట్రపతి ముర్ము ప్రసంగాన్ని భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్), ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు బహిష్కరించాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పార్లమెంట్‌లో ఎండగట్టాలని, అందుకు 2వ పేజీలో...

# సంపాదకీయం

## పార్లమెంట్ ప్రజలకు జవాబుదారీగా నిలవాలి !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొక్కుబడిగా కాకుండా ప్రజల సమస్యలు చర్చించడానికి వేదిక కావాలి. రాజకీయ పార్టీలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చర్చించడానికి వేదిక కావాలి. ప్రధాని మోడీ కూడా మొండి వైఖరి విడనాడి ప్రతిపక్షాలు ప్రస్తావించేందుకు హుందాగా ముందుకు రావాలి. గత ఎనిమిదేళ్లుగా పార్లమెంటులో ఏ విషయంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. మోడీ ప్రధాని అయ్యాక సమస్యలపై చర్చ అన్నది లేకుండా పోయింది. వాజయ్‌పేయ్ మొదలు అనేకులు ప్రధానులుగా ఉన్న సమయంలో కూడా చర్చలకు ప్రాధాన్యం ఇచ్చే వారు. అత్యవసర చర్చలకు కూడా అవకాశం ఉండేది. కానీ మోడీ ప్రధాని అయ్యాక పార్లమెంటులో చర్చలు అన్న విధానం మారిపోయింది. పార్లమెంట్ సమావేశాల ముందు మీడియాతో ప్రధాని ఆదర్శాలు చెబుతారు. పార్లమెంటులో ఇవి ఆచరిస్తే మంచిది. వ్యవసాయ చట్టాల సమయంలో ప్రభుత్వం ఎంత నిరంకుశంగా వ్యవహరించిందో దేశం యావత్తూ చూసింది. ఈ విధానం పోయి ప్రజల కోసమే పార్లమెంట్ అన్న విధానం రావాలి. మంగళవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో మొదలయ్యాయి. ఈ సమావేశాల్లో బుధవారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రాష్ట్రపతి ముర్ము ఉభయ సభల సంయుక్తం సమావేశంలో ప్రసంగించడంతో సమావేశాలు మొదలయ్యాయి. ఈ సమావేశాల ద్వారా ఓ గిరిజన మహిళ రాష్ట్రపతిగా పార్లమెంట్ సమావేశాల్లో ప్రసంగించడం ఇదే మొదలు. ఆమె రాష్ట్రపతి హోదాలో తొలిసారి ప్రసంగించే పార్లమెంట్ సమావేశాలు కావడం విశేషం. మహిళల గురించి గొపపగా చెబుతున్న మోడీ మహిళా బిల్లును మాత్రం అటక దించడం లేదు. ఇకపోతే దేశం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. దేశం ఆర్థిక మాంద్యం ఎదుర్కొంటున్న వేళ దేశ సమస్యలను పార్లమెంటులో చర్చించేలా చేయడంలో విపక్షపార్టీలు ఉమ్మడిగా కృషి చేయాలి. అలాగే అధికాపక్షం కూడా తూతూ మంత్రంగా సమావేశాలను కొనసాగించ కుండా ప్రజల సమస్యలపై సమగ్ర చర్చకు అవకాశం ఇవ్వాలి. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న రాజ్యాంగ లక్ష్యాన్ని గుర్తించాలి. కేవలం రాజ్యాంగ విధుల కోసం సమావేశాలు జరపడం ద్వారా ప్రజలను వంచించరాదు. అలాగే అధికారపక్షం కూడా దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చకు ముందుకు రావాలి. పారదర్శకంగా సమస్యలపై చర్చను ఆహ్వానించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలపై పార్లమెంట్ వేదికగా ప్రజలకు వివరణ ఇవ్వాలి. పార్లమెంట్ వేదికగా ప్రజలకు భరోసా ఇవ్వడంలో అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత కావాలి. పార్లమెంట్ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఇది ప్రభుత్వానికి, ప్రతిపక్ష సభ్యులకు సంబంధించిన వ్యవహారంగా సాగరాదు. నిరుద్యోగం మొదలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ధాన్యానికి ఖచ్చితంగా మద్దతు ధరలు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలపై చర్చకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చకు ముందుకు రావాలి. ప్రభుత్వం,ప్రతిపక్షం కలసి సమస్యలపై చర్చించి..వాటి పరిష్కారానికి పార్లమెంట్ వేదిక అయ్యేలా సమిష్టి కృషి చేయాలి. విపక్షాలు కూడా పార్లమెంటును గందరగోళంలోకి నెట్టి తమ పంతం నెగ్గించుకునే చర్చా ప్రయత్నాలు మానాలి. పార్లమెంట్ చర్చలకు వేదికే తప్ప బాహాబాహికి కాదని గుర్తించాలి. అనేక అంశాలు దేశం ముందు ఉన్నాయి. వాటన్నింటిని సమగ్రంగా చర్చించే నైపుణ్యంతో ముందుకు సాగాలి. అప్పుడే వారు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించగలుగుతారు. అంతేకానీ తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా అటు ప్రభుత్వం, ఇటు విపక్షం వ్యవహరించరాదు. నిజానిక దేశంలో ప్రజలు అనేక సమస్యల్లో కొట్టుమిట్టా

డుతున్నారు. వాటి పరిష్కారానికి ఎవరు కూడా చొరవచూపడం లేదు. ప్రభుత్వం కూడా తన ధోరణిలో నిరంకుశంగా కొనసాగడం సరికాదు. పార్లమెంట్ వేదికగా ప్రభుత్వం సమస్యల పరిష్కార దిశగా నడుచు కునేలా విపక్షాలు మార్గనిర్దేశనం చేయాలి. రైతు ఆందోళనలు, చైనా దురాక్రమణలు, నిరుద్యోగ సమస్యలు, అధిక దరలు, పెట్రో ధరలు తదితర అనేకానేక సమస్యలపై అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని విపక్షాలు సిద్ధమవుతున్న వేళ వాటిపై సమగ్ర చర్చకు సిద్దంగా ఉండాలి. గురువారం నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదం తెలిపే అంశంపై చర్చ ఆరంభమవుతుంది. వ్యవసాయ సంక్షోభం, రైతులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు, ఆదానీ సంక్షోభం, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, నిరుద్యోం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి. ఈ అంశాలపై ఆత్మరక్షణలో పడడం కన్నా ఎదురు దాడికి దిగడమే మేలన్న దాంతో అధికార పక్షం ఉంటుంది.. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో ఇరు పక్షాలు తమ అస్త్రాలకు మరింత పదును పెట్టే అవకాశాలే మెండుగా ఉన్నాయి. ఈ సమావేశాల్లో పలు బిల్లులను ప్రభుత్వం పార్లమెంటు ఆమోదానికి పెట్టనున్నది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను గట్టెక్కించే వ్యూహంపై దృష్టి సారించగా.. మరోవైపు పార్లమెంట్ వేదికగా దేశంలోని పలు సమస్యలపై ప్రశ్నలు సంధించి కేంద్రాన్ని నిలదీసేందుకు ప్రతి పక్షాలు భావిస్తున్నాయి. ప్రభుత్వ ఉచ్చులో పడకుండా సమస్యలను సామరస్యంగా లేవనెత్తి వాటిని చర్చకు వచ్చేలా చేసుకోవడంలోనే విపక్షాల నైపుణ్యం ఆధారపడి ఉంటుంది. వివిధ అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధంకావాల్సిందే. ప్రభుత్వాన్ని సమస్యల పైనే నిలదీయాల్సిందే. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సమస్యల ద్వారా ప్రభుత్వాన్ని ఎండగట్టడంలో తప్పులేదు. జవాబుదారీతనాన్ని నిరూపించుకోవాల్సన బాధ్యత ఇరు పక్షాలపైనా ఉంది. పార్లమెంట్ ఏ మేరకు ప్రజలకు ప్రాధాన్యం ఇచ్చిందో అన్నది ప్రజులు కూడా గమనించడం అవసరం.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ఎవరి పాలన అరిష్ట మో ప్రజలే చెప్పాలి



(మొదటి పేజీ తరువాయి) అన్నారు. తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని ఈటల విమర్శిస్తున్నారని అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని ఈటల దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పాలన దేశానికి అరిష్టమో ఈటలకు తెలియదా?, ప్రజల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారు.. వేశారా?, ఢిల్లీ నుంచి ఒక్క పైసా అయినా వచ్చిందా? బండి సంజయ్ మోదీని దేవుడు అన్నారు... మోదీ ఎవరికి దేవుడు. రూ.400 ఉన్న గ్యాస్ ధర.. వెయ్యికి పెంచినందకు మోదీ దేవుడా?, నిత్యావసర ధరలు పెంచినందుకు మోదీ దేవుడా? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హుజూరాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగరాలన్నారు. నెల రోజుల కిందట ఈటల రాజేందర్ కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టం అని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈటల రాజేందర్ అనే వ్యక్తి ఉన్నడని హుజూరాబాద్ నియోజకవర్గానికి పరిచయం చేసింది తండ్రిలాంటి కేసీఆర్ కాదా? 33 మంది టికెట్ కోసం పోటీపడ్డా వాళ్లందరిని కాదని అవకాశం ఇస్తే.. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టు తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టం అనవచ్చునా? రాజకీయంగా వేరుపడినా.. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని, తండ్రిలాంటి వ్యక్తిని పట్టుకొని అరిష్టమని మాట్లాడు తున్నరు ఇది మీకు తగునా అని ప్రశ్నిస్తున్నా అని కెటిఆర్ ఎదురుదాడి చేశారు. 2022 నాటికి ఇండ్లు లేని వారందరికీ భారత్‌లో ఇండ్లు ఇస్తాం. రైతుల ఆదాయం డబుల్ చేస్తా. ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లిస్తా. కరెంటు లేని ఊరు ఉండది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా.. ఇవన్నీ మోదీ చెప్పిన మాటలు కావా అని నిలదీసారు. 2022 వరకు కల్లా భారతదేశాన్ని భూతలస్వర్గం చేస్తా.. అమెరికావాళ్లే వచ్చి లైన్ కట్టాలి వీసాల కోసం అని చెప్పిన మాట వాస్తం కాదా? 2022 దాటి 2023 వచ్చింది మరి ఏమైంది. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎనిమిదేళ్లలో యువతను మోసం చేసిందుకు యువతకు దేవుడా? పప్పు, నూనె, చింతపండు ధరలు పెరిగినయ్ అంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం కాదా? 2014 మోదీ అధికారంలోకి వచ్చిన రోజు పెట్రోల్ లీటర్‌కు రూ.70. క్రూడాయిల్ బ్యారెల్‌కు డాలర్‌కు 90. ఇప్పుడు అదే ధర ఉన్నది. ఆ రోజు 90 డాలర్లు బ్యారెల్. ఈ రోజు 90 డాలర్లు బ్యారెల్‌కు దొరుకుతోంది. ఆ రోజు పెట్రోల్ రూ.70 ఇవాళ రూ.110 ఎలా పెరిగిందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో పేదలను కొట్టి.. పేదలకు పెట్టే ప్రభుత్వం. కాకులను కొట్టి గద్దలకు పెట్టే ప్రభుత్వం' అంటూ కేటీఆర్ విమర్శించారు. ఇకపోతే ఈటల రాజేందర్ పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా విమర్శలు చేశారు. అవ్వా, అయ్యా సచ్చిపోతా అంటే ఈటలను ఇక్కడి ప్రజలు గెలిపించారని అన్నారు. పెంచి పెద్ద చేసిన పార్టీపైనే కొందరు పిచ్చికుక్కల్లాగా ఒర్రుతున్నారని ఈటలపై మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు ఉందా అని ఆయన ప్రశ్నించారు. అక్కడ ఇచ్చే పింఛను కేవలం రూ.500 మాత్రమేనని చెప్పారు. అసలు బండి సంజయ్ ఎంపీగా ఉండి ప్రజలకు ఏం చేశాడని నిలదీశారు. బీజేపీని దగ్గరకు రానిస్తే నాశనమైపోతామని చెప్పారు. గ్యాస్, పెట్రోలు ధరల పెరుగుదల వల్లే ఇతర నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీజేపీని తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం ఏమడిగినా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మరోసారి ఇక్కడి ప్రజలు తప్పు చేయవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి లేదు... అతి గతి లేదు

(మొదటి పేజీ తరువాయి) త్వం తట్టెడు మట్టి తీయలేదు అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొబ్బరి కాయ కొట్టి సంవత్సరం అయ్యింది కాని కొత్తపేట ఫ్రూట్స్ మార్కెట్‌లో భూమి పూజ చేసిన ఆసుపత్రి పనులకు తట్టెడు మట్టి తీయలేదని అన్నారు. కోహెడ గ్రామంలో ఫ్రూట్ మార్కెట్ నిర్మానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం 180 ఎకరాలు కేటాహిస్తే అక్కడ 2022లో 7 కోట్లు మంజూరు చేసి దానిలో కూడా అవినీతి చేసి దిగ మింగారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ 3 ఎకరాలు భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ యాదవ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మజ్జి పార్లమెంట్ సభ్యుడు, ఏ.ఐ.సి.సి ఇంప్లీమెంటేషన్ కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాల్ రెడ్డి రాంరెడ్డి ఎల్బీనగర్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దుర్మార్గ పాలన

(మొదటి పేజీ తరువాయి) ప్లాట్లను ఎమ్మెల్యే డబ్బులకు అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఇండ్లను లబ్దిదారులకు పంచకుండా కలెక్టర్లను ఎమ్మెల్యేలు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఇండ్లను అర్హులకు అందించాల్సిన అధికారం, బాధ్యత జిల్లా కలెక్టర్లకు ఉందన్నారు. లబ్దిదారులను మురికి కూపాల్లో ఉంచడం కోసమే తెలంగాణ తెచ్చుకున్నామా.. అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలనే డిమాండ్ తో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని చెప్పారు. అంతకుముందు.. ఆకునూరి మురళిని హనుమకొండలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బాలసముద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ..



సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ రాష్ట్ర నాయకుడు పృథ్వీరాజ్ తో కలిసి మంగళవారం కూడా ఆందోళన చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు ఆకునూరి మురళిని అదుపులోకి తీసుకున్నారు.

# టాప్-10 సంపన్నుల జాబితా నుంచి అదానీ ఔట్

(మొదటి పేజీ తరువాయి) స్థానంలో ఉన్నారు. 124 బిలియన్ డాలర్లతో అమెజాన్? సీఈఓ? జెఫ్ బెజోస్ మూడో స్థానంలో? ? కొనసాగుతున్నారు. అదానీ గ్రూప్‌లో ఆర్థికపరమైన అవకతవకలు జరుగుతున్నాయని.. ఇతర మార్గాల్లో డబ్బును విదేశాలకు పంపించి, అదానీ స్టాక్స్?ను సంస్థే కొనుగోలు చేస్తోందని హిన్?డెన్?బర్గ్? రీసెర్చ్ ఓ నివేదికలో? పేర్కొంది. ఫలితంగా అదానీ గ్రూప్? స్టాక్స్?ను మేనిప్యులేట్? చేస్తోందని ఆరోపించింది. ఈ నివేదిక నేపథ్యంలో అదానీ స్టాక్స్?లో బుధవారం నుంచి భారీ పతనం కొనసాగుతోంది.? అప్పటి వరకు ప్రపంచ కుబేరుల జాబితాలో మూడో స్థానంలో ఉండే గౌతమ్? అదానీ.. శుక్రవారం ట్రేడింగ్? సెషన్? ముగిసే సమయానికి 7,8 స్థానాలకు పడిపోయారు. తాజాగా.. టాప్?-10 నుంచి బయటకొచ్చేశారు. గడిచిన 24 గంటల్లో.. అదానీ 8.21 బిలియన్? డాలర్ల సంపదను కోల్పోయారు. ఇక ఈ ఏడాదిలో ఇప్పటివరకు 36.1 బిలియన్? డాలర్ల సంపద ఆవిరైపోయింది. మరోవైపు మంగళవారం కూడా.. పలు అదానీ గ్రూప్? స్టాక్స్? లోయర్? లిమిట్?ను టచ్? చేశాయి. అదానీ టోటల్? గ్యాస్? 10శాతం పతనంతో లోయర్? సర్క్యూట్?ను తాకింది. అదానీ ఎంటర్?ప్రైజెస్? 2శాతం పడిపోయింది. అదానీ గ్రూప్?నకు చెందిన 10 కంపెనీల విలువ 75 బిలియన్? డాలర్లు పతనమైంది. హిన్?డెన్?బర్గ్? రీసెర్చ్? నివేదికను అదానీ గ్రూప్? ఇప్పటికే ఖండించింది. సంస్థలో అవతకవకలు జరగలేదని 400కుపైగా పేజీలతో కూడిన వివరణను బయటపెట్టింది. అయినప్పటికీ.. అదానీ గ్రూప్? స్టాక్స్? పతనం కొనసాగుతుండటం గమనార్హం.

# త్వరలోనే ఏపీ రాజధానిగా విశాఖపట్నం

(మొదటి పేజీ తరువాయి) త్వరలో రాజధాని కాబోతుందని ప్రకటించారు. విశాఖపట్నం వేదికగానే ఈ ఏడాది మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తు న్నామన్నారు. ఉగాది నుంచే ఏపీ రాజధానిగా విశాఖ నుంచి పాలనా వ్యవహారాలు మొద లవుతాయని ఇన్నాళ్లూ మంత్రులు అమర్నాథ్ రెడ్డి, బొత్స లాంటి వాళ్లు పదేపదే చెప్పు కొచ్చారు. కానీ.. ఇప్పుడు స్వయంగా జగన్ అదే వ్యాఖ్యలు చెయ్యడంతో విశాఖ రాజధానిపై ఫుల్ క్లారిటీ వచ్చేసినట్లైంది. ఆయన కూడా విశాఖ వెళ్తున్నట్లు స్వయంగా చెప్పేశారు. అది కూడా అక్కడా ఇక్కడా కాదు.. ఢిల్లీలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సదస్సులో చెప్పారు.

## నేడు లోక్‌సభ ముందుకు వార్షిక బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి) కలిసివచ్చే పార్టీలతో సమిష్టి వ్యూహాన్నిమని అన్నారు. పౌరుల ఆశలు, ఆకాంక్షలు తీర్చేందుకు యత్నిస్తున్నమని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారి ప్రసంగం చేయనున్నారు.పార్లమెంటులో బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ వద్ద ప్రధాని మోడీ మాడియాతో మాట్లాడారు. భారత రాష్ట్రపతి ముర్ము మొదటిసారి పార్లమెంట్ లో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించబోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 'ఇది భారత రాజ్యాంగానికి ఇచ్చే గౌరవం. ఆదివాసీలకు, మహిళకు ఇచ్చే గౌరవం' అని అన్నారు. పార్లమెంటులో నూతన సభ్యుడు ఎవరైనా మాట్లాడాలనుకుంటే వారిని ప్రోత్సహిస్తుందన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మహిళ అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తుందన్నారు. అందరి ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మలా సీతారామన్ బడ్జెటట్ రూపొందించారని భావిస్తున్నానని చెప్పారు. 'ఇండియా ఫస్ట్.. సిటిజన్ ఫస్ట్' అనే కాన్సెప్ట్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు. విపక్ష సభ్యులు అన్ని అంశాలపై పార్లమెంట్ లో లేవనెత్తేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అన్ని అంశాలపై సభలో చర్చ జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలక సమయమని, దేశ ఆర్థిక పురోగతి వంటి అంశాల్లో ప్రపంచానికి భారత్‌పై మరింత విశ్వాసం పెంపొందించేలా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు వేదిక కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. వీటన్నింటిపై హృదయపూర్వకంగా చర్చించేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియాతో ప్రధాని మాట్లాడుతూ, సమావేశాలకు ఎంపీలకు స్వాగతం పలుకుతున్నామని, నేటి ప్రపంచ పరిస్థితుల్లో భారత్‌కు ఎన్నో గొప్పగొప్ప అవకాశాలు ఉన్నాయని, దేశాభివృద్ధికి కీలకమైన సమయంలో అర్ధవంతమైన చర్చలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చర్చలు ఫలప్రదం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటేనే ఆర్థిక పురోగతి సరికొత్త శిఖరాలకు చేరుతుందని చెప్పారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిపై ప్రపంచానికి భరోసా ఇస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సమావేశాలు.. దేశ ఆర్థిక వృద్ధిపై ప్రపంచానికి భరోసా ఇచ్చేందుకు ఉపయోగపడ తాయని అన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో.. భారత్‌కు అనేక అవకాశాలు పొంచి ఉన్నాయని చెప్పారు. ప్రస్తుత సమావేశంలో రాజకీయ పార్టీలన్నీ నాణ్యమైన చర్చకు సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీలు సమగ్రమైన చర్చలు జరిగేలా చూస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఎన్నికల ప్రభావం ఈ సమావేశాలపై, చర్చలపై ఉంటుందనేది నిజమే. ఎన్నికలు నడుస్తూనే ఉంటాయి. కానీ బడ్జెట్ అనేది ఏడాది మొత్తానికి మార్గనిర్దేశం అందిస్తుంది. ఈ సమావేశాలు ఎంత ఫలప్రదమైతే.. ఈ ఏడాది దేశం ఆర్థికంగా పురోగమిం చేందుకు అన్ని అవకాశాలు లభిస్తాయన్నారు.

# కోవర్టు కోమటిరెడ్డి నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన అంటూ పోస్టర్ల కలకలం



**నల్గొండ, జనవరి 31(సమసమాజం):** కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత కొంతకాలంగా పార్టీలోని శ్రేణుల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్గొండ జిల్లాలో ఊహించని షాక్ తగిలింది. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకంగా నల్గొండలో పోస్టర్లు వెలిశాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వ్యతిరేకంగా నల్గొండ జిల్లాలో నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తల పేరుతో వెలసిన పోస్టర్లు పార్టీ వర్గాలలో చర్చనీయాంశంగా మారాయి. కోవర్ట్ వెంకటరెడ్డి నికార్సయిన కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన అంటూ వేసిన పోస్టర్లలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని టార్గెట్ చేశారు. హైదరాబాద్ విజయవాడ హైవే నకిరేపల్లి మండలం చందంపల్లి దగ్గర కోవర్ట్ వెంకటరెడ్డి అంటూ వేసిన పోస్టర్లలో 13 ప్రశ్నలను సంధిస్తూ నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన అంటూ అందులో తమ గోడు వెల్లడించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఉద్దేశించి వేసిన పోస్టర్లలో సొంత గ్రామం బ్రాహ్మణ వెల్లంలలో సర్పంచ్ ను మరియు ఎంపీటీసీలను గెలిపించుకోలేని అసమర్థుడు అంటూ పేర్కొన్నారు. అంతేకాదు సొంత సోదరుడిని నార్కెట్ పల్లి జడ్పిటిసిగా గెలిపించుకోలేని అసమర్థుదని, 20 వార్డులు ఉండే నకిరేకల్ మున్సిపాలిటీలో రెండు వార్డులు మాత్రమే కాంగ్రెస్ గెలవడానికి కారణం ఎవరిని ప్రశ్నించారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గారిని టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన తర్వాత.. యునానిమస్ ఎలా అయ్యారో చెప్పాలని నిలదీశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి నగేష్ నిలబడతానంటే ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. నకిరేపల్లి నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వాలు ఎన్ని చేయించారో చెప్పాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి తరపున ప్రచారం చేసిన నకిరేకల్ నియోజకవర్గం లో నీవు నియమించిన మండల పార్టీ అధ్యక్షుల పైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? దీనికి కారణం ఎవరు? అంటూ ప్రశ్నించారు. ల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎందుకు లేదో చెప్పాలన్నారు. బీసీ వర్గానికి చెందిన స్వామి గౌడ్, మల్లేష్ గౌడ్, భిక్షమయ్యగౌడ్ లను అనేక ఇబ్బందులకు గురిచేసి పార్టీ నుంచి వెళ్లిపోయే విధంగా చేసింది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. సొంత కుటుంబ సభ్యుల్ని కూడా గెలిపించుకోలేని నీవు స్టార్ క్యాంపెయినర్ కి అర్హుడివా ? అంటూ నిలదీశారు. సొంత తమ్ముడైన రాజగోపాల్ రెడ్డి ని, అధిష్టానం పై ఒత్తిడి చేసి టికెట్ ఇప్పించిన చిరుమర్తి లింగయ్య పార్టీ మారుతుంటే ఆపగలిగావా? అంటూ ప్రశ్నించారు. అధిష్టానం జారీ చేసిన షోకాజ్ నోటీసులను చెత్తబుట్టలో వేసిన నువ్వు అధిష్టానాన్ని అగౌరవపరచలేదా అంటూ ప్రశ్నించారు. అసలు 2022లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ మెంబర్షిప్ లో నీకు సభ్యత్వం ఉందా అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టార్గెట్ చేశారు. నల్గొండ జిల్లాలో పార్టీ నాశనం కావడానికి కారణం ఎవరు నువ్వు కాదా? అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 13 ప్రశ్నలు సంధించి టార్గెట్ చేశారు. ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై నల్గొండలో వెలసిన ఈ పోస్టర్లు స్థానికంగా ఆసక్తికర చర్చకు కారణంగా మారాయి. ఈ పోస్టర్లు వేసిన వారు ఎవరు అన్నదానిపై ప్రస్తుతం స్థానికంగా చర్చ జరుగుతుంది.

# రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) అనుసరించాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆదివారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు తొలి అడుగుగా రాష్ట్రపతి ప్రసంగాన్ని బిఆర్ఎస్ బహిష్కరించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నేతృత్వంలో సోమవారం జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. తెలంగాణతో పాటు ఢిల్లీ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో ఇబ్బందులు ఉన్నాయని కేకే పేర్కొన్నారు. దీనితోపాటు దేశ సమాఖ్య వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై కేంద్రాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎంపీలు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో గవర్నర్ల తీరుపై పార్లమెంట్‌లో చర్చ జరుగాలని డిమాండ్ చేశారు. మరోవైపు వివిధ అంవాలపై కేంద్రాన్ని నిలదీస్తామని పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావు స్పష్టం చేశారు.

## తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు శుభవార్త

**హైదరాబాద్, జనవరి 31 (సమసమాజం):** తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు శుభవార్త. పీఆర్సీపై కీలక ప్రకటన వెలువడింది. విద్యుత్ ఉద్యోగుల పిఆర్సి పై త్వరలో నిర్ణయం తీసుకొని ప్రకటిస్తామని జెన్కో, ట్రాన్స్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు అన్నారు. ఉద్యోగులు వినియోగదారుల సేవలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోమవారం హైదరాబాదులోని విద్యుత్ సౌదలో రాష్ట్ర విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ల సంఘం డైరీని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి రఘురామరెడ్డి తో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో 24 గంటలు నిరంతర విద్యుత్ సరాఫరా చేస్తున్నామని, కరెంటు లే క పంటలు ఎండిపోయే పరిస్థితులు ఎక్కడ లేవన్నారు. 'కోవిడ్ తో రెండేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు రూ.1300 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి బాగాలేదు. వీటి నష్టాలకు కేంద్రం విధానాలు కూడా ఒక కారణం' అన్నారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఐటీ రైడ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి) ఇక తాజాగా మరోసారి ఏపీ, తెలంగాణలో సోదాలు జరుగుతున్నాయి. వసుధ ఫార్మా కంపెనీ, పెట్రో కెమికల్ సంస్థలో 50 టీమ్స్ ఏకంగా 40 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లో తో పాటు పలు జిల్లాల్లో వసుధ ఫార్మా కంపెనీలో ఐటీ రైడ్స్ కొనసాగుతున్నాయి. వసుధ ఫార్మా పేరుతో రాజు అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ చేస్తున్నాడు. మొత్తం 15 కంపెనీల పేరుతో రాజు రియల్ ఎస్టేట్ చేస్తున్నట్లు ఐటీ గుర్తించింది. ఈ ఫార్మా కంపెనీకి రాజు చైర్మన్ గా ఉండగా..ఆరుగురు డైరెక్టర్లు కార్యకలాపాలు చూస్తున్నారు. వీరందరి ఇళ్లు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు జరుపుతున్నారు. అలాగే ఏపీలోని విజయవాడ , విశాఖ, గుంటూరులో కూడా ఐటీ రైడ్స్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. రైడ్స్ ముగిసిన అనంతరం పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. కాగా ఇటీవల మంత్రి మల్లారెడ్డి, అతని సన్నిహితులు, కుటుంబసభ్యుల ఇళ్లల్లో, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు చేశారు. ఆ సమయంలో కూడా ఐటీ అధికారులు భారీగా పాల్గొన్నారు. ఏకంగా 2 రోజుల పాటు జరిగిన ఈ సోదాల్లో అధికారులు రూ.20 కోట్లు, బంగారు ఆభరణాలు సహా పలు కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత మంత్రి గంగుల కమలాకర్ , ఎంపీ గాయత్రీ రవి ఇళ్లల్లో, ఆఫీసుల్లో అధికారులు సోదాలు చేశారు. ఆ వెంటనే పలు షాపింగ్ మాల్స్ లో కూడా అధికారులు రైడ్స్ చేశారు. ఇక గత నెలలో కూడా వంశీరామ్ బిల్డర్స్ కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు జరిపారు. అయితే హైదరాబాద్ లో వరుస ఐటీ రైడ్స్ ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. కొన్నిరోజుల్లో ఎన్నికలు ఉండగా ఐటీ అధికారులు తరచూ రైడ్స్ ఇప్పుడు పలువురు నాయకులను టెన్షన్ పెడుతున్నాయి.

# పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి) పతనం కావడం ఆందోళనగా ఉందన్నారు. అయినప్పటికి భారత్ దగ్గర విదేశీ మారకద్రవ్యం తగినంత ఉందన్నారు. కరోనా సంక్షోభం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా కోలుకుందన్నారు నిర్మలా సీతారామన్. ముర్ము ప్రసంగం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను లోక్‌సభలో సమర్పించారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా బుధవారం పార్లమెంట్‌లో 2023-24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీనితో పాటు, దేశానికి భవిష్యత్తు ఆర్థిక దిశ, పరిస్థితి ఎలా ఉంటుందో.. రేపు దాని బ్లూప్రింట్ దేశం ముందు ఉంటుంది. ఆర్థిక సర్వేలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7 శాతంగా అంచనా వేయబడినప్పటికీ, 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధి రేటు 8.7 శాతంగా ఉంది. 2022-23లో ఆర్థిక వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. గత ఏడాది, 2021-22 ఆర్థిక సర్వే నివేదికను సమర్పించినప్పుడు, 2022-23లో, భారత ఆర్థిక వ్యవస్థ 8 నుండి 8.5 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక సంక్షోభం కారణంగా, ఆర్థిక వృద్ధి రేటు గత సంవత్సరం వ్యక్తం చేసిన అంచనాల కంటే తక్కువగా ఉండవచ్చు. కరోనా సంక్షోభ సమయంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేశామని.. కరోనా కారణంగా వ్యవసాయంపై కనీస ప్రభావం కనిపించిందని ఆర్థిక సర్వేలో చెప్పబడింది. అధిక ద్రవ్యోల్బణం రేటు కారణంగా ప్రైవేట్ పెట్టుబడులకు ఆటంకం ఏర్పడింది. అయితే, కరోనా కారణంగా రెండేళ్లు కష్టమైంది. కరోనాతో పాటు ద్రవ్యోల్బణం పాలసీలను ప్రభావితం చేసింది. సరఫరా గొలుసు ద్రవ్యోల్బణం సంక్షోభాన్ని పెంచింది. ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై వ్యయాన్ని పెంచింది. కరోనా అతిపెద్ద ప్రభావం సేవా రంగంపై కనిపించింది. ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యం విషయంలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందన్నారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో వృద్ధిరేటు 7 శాతం ఉండే అవకాశం ఉందన్నారు.

# నేడు లోక్‌సభ ముందుకు వార్షిక బడ్జెట్

**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** ఫిబ్రవరి 1న కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ 2023-24 బడ్జెట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఆర్థిక ప్రతికూల పరిస్థితులు, పలు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఎలాంటి ప్రకటన చేయనుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈసారి ఉత్కంఠగా సాగే అవకాశం ఉంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం అయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ మరోమారు బుధవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సారి బడ్జెట్‌పై బడుగు, వేతన జీవులు భారీ ఆశలు పెట్టుకున్నారు. సంపన్నులకు ముఖ్యంగా ఆదానీ, అంబానీలకు అనుకూల సర్కారు అనే ముద్ర పడడం వంటి కారణాలతో ఈ సారి జనాకర్షక బడ్జెట్ ఉంటుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగబోతున్న క్రమంలో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కొంతయినా జనాకర్శక విధానం అవలంబించే అవకాశం లేకపోలేదు. లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన గంట తర్వాత రాజ్యసభలో బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల తొలి రెండు రోజులు ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ ఉండవు. ముఖ్యంగా మధ్యతరగతికి ఆదాయపన్ను విషయంలో ప్రామాణిక తగ్గింపునును పెంచడంతోపాటు.. చిన్న, సూక్ష్మ వ్యాపార సంస్థలు, వ్యవసాయ, గ్రామీణ రంగాలు, మహిళలకు చేయూతనిచ్చే అనేక పథకాలు ప్రవేశపెడతారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకూ అనుసరించిన వైఖరికి భిన్నంగా ఈసారి బడ్జెట్ ఉంటుందని, రానున్న సంవత్సరాలకు దిశా నిర్దేశం చేస్తుందని ఈ వర్గాల అంచనా వేస్తున్నాయి. త్వరలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నందున వీటిపై ప్రభావం ఉండేలా బడ్జెట్ ఉంటుందన్న చర్చ సాగుతోంది. బుధవారం ఉదయం 11గంటలకు లోక్‌సభలో నిర్మలా సీతారామన్ 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెడతారు.రెండో తేదీ నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై చర్చకు కేటాయించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 7న ప్రధాని నరేంద్ర మోదీ చర్చకు సమాధానమిచ్చే అవకాశం ఉంది.ఈసారి బడ్జెట్ సమావేశాలు రెండు దశల్లో జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 12 వరకు తొలి దశ, మార్చి 14 నుంచి ఏప్రిల్ 8 వరకు రెండో దశ సమావేశాలు నిర్వహించనున్నారు. మూడు ఈశాన్య రాష్ట్రాలతో పాటు త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలపై అటు అధికారపక్షం, ఇటు విపక్షాలు ఆసక్తిగా తమ వైఖరితో ముందుకు సాగే అవకాశం ఉంది. ఈ సమావేశాలను రాజకీయాలకు అనుకూలంగా ఉపయోగించుకుని ఒకరిపై మరొకరు పైచేయి నిరూపించేందుకు ఇరు వర్గాలు ప్రయత్నించ వచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్పకాల వ్యవధి, సావధాన తీర్మానాలపై చర్చలతో పాటు బిల్లుల ఆమోదానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. అంతేకాక బ్జడెట్ సమావేశాల్లో అత్యధిక సమయం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చతో పాటు.. బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చకే సరిపోతుంది. వాడివేడి చర్చలకు విపక్షాలు సిద్ధంవివిధ అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.ఇకపోతే వేతన జీవులతో పాటు పలువురు ఇన్‌కమ్ టాక్స్ వెసలుబాటు కోరుకుంటునరు. జిఎస్టీ స్లాబుల్లో తగ్గుదల కావాలని కోరుకుంటున్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసీ వంటి సంస్థ కూడా దేశవ్యాప్తంగా విస్తరించలేకపోయిందన్న మాటలు వినిపిస్తున్నాయి. కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత బీమా.. హెల్త్ బీమా గురించి ఇండియన్లలో కొంత అవగాహన పెరిగింది. అందుకే గతేడాది బీమా పాలసీల కొనుగోళ్లలో కొంత పురోగతి నమోదైంది. ఇన్సూరెన్స్ రంగంలో ఇన్వెస్ట్ మెంట్స్ కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సర (2023-24) బ్జడెట్‌లో రాయితీలు, మినహాయింపులు ఇవ్వాలని బీమా పరిశ్రమ ఆశిస్తున్నది. ప్రత్యేకించి హెల్త్ ఇన్సూరెన్స్ మీద జీఎస్టీ రేట్ తగ్గించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థిస్తున్నది. ప్రతియేటా వేతన జీవులు సమర్పించే ఐటీ రిటర్న్లలో మినహాయింపులు కూడా కావాలని కోరుకుంటున్నారు. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద ఇచ్చే రాయితీలు పెంచాలన్న అభ్యర్థనలు వస్తున్నాయి. కనుక కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా వైద్య ఖర్చుల నుంచి రక్షణ కల్పించడానికి ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకునేలా సర్కార్ ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు. ఇప్పుడు మనదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన తర్వా నిలకడగా పెన్షన్ అందించే కొలువులు తక్కువ. కనుక ఉద్యోగ సమయంలోనే పలు పెన్షన్ స్కీమ్‌ల్లో పెట్టుబడులు పెట్టాలి. రిటైర్మెంట్ తర్వాత ఆయా పెట్టుబడుల నుంచి వచ్చే ఆదాయంతో జీవనం సాగించాల్సి ఉంటుంది. అంతే కాదు.. ఇప్పుడు పెన్షన్-యాన్యుటీ పేమెంట్స్ టాక్స్ పరిధిలోకి వస్తాయి. జీవిత బీమా సంస్థల పెన్షన్ పథకాలపై ఆదాయం పన్ను చట్టం 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపులు ఇవ్వాల్సి ఉంది.

# పేకాటలో కొందరు దొరికిన మాట వాస్తవమే

### వారి సంగతి చట్టం చూసుకుంటుంది: మంత్రి మల్లారెడ్డి



**హైదరాబాద్,జనవరి31(సమసమాజం):** పేకాట ఆడుతూ కొందరు బీఆర్ఎస్ నేతలు దొరికింది వాస్తవమేనని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలు గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు. తాండూరు, వికారాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్స్ కోర్టుకు వెళ్తే స్టే ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి వలసలు ఆగిపోయాయని.. ఇతర దేశాలకు వెళ్లిన వారు తిరిగొస్తున్నారని అన్నారు. బీజేపీ జూటా పార్టీ అని అందులోని వారంతా జూటా నేతలని మల్లారెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. వారికి భద్రత కల్పించడంలో కేంద్రం విఫలమైందని మండిపడ్డారు. కేంద్రం లక్షల కోట్ల ఎప్డీలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టిందని, ఇపుడు అదాని షేర్లు కొన్న వాళ్లు తలలు పట్టుకుంటున్నారని అన్నారు.

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి) మహిళా శక్తి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అవినీతి లేని దేశం వైపు భారత్ అడుగులేస్తోందని ముర్ము చెప్పారు. దేశాభివృద్ధిలో రానున్న పాతికేళ్లు అత్యంత కీలకమని అన్నారు. 75ఏండ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆర్టికల్ 370 నుంచి ట్రిపుల్ తలాక్ వరకు స్థిర నిర్ణయాలతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని ముర్ము అభిప్రాయపడ్డారు. 9ఏండ్ల పాలనలో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, పౌరులందరి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముర్ము స్పష్టంచేశారు. దేశానికి అతిపెద్ద ముప్పుగా మారిన అవినీతిని అంతమొందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని పెంచామని ముర్ము ప్రకటించారు.కొన్ని నెలల క్రితమే అమృత్ మహోత్సవాలు జరుపుకొన్నామని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల ఉత్సవాలు పూర్తిచేసుకున్న.. రాబోయే పాతికేళ్లు దేశానికి ఎంతో కీలకం అని అన్నారు. 2047 నాటికి గత పునాదులపై ఆధునికత సువర్ణ అధ్యాయా లతో కూడిన బలమైన దేశాన్ని నిర్మించాలని, స్వావలంబన, మానవతా ప్రాతిపదికన బలమైన దేశాన్ని నిర్మించాలన్నారు. పేద, మధ్యతరగతి, యువత, మహిళలు సహా అన్ని వర్గాల పౌరులు అభివృద్ధి చెందాలి.. సమాజానికి, దేశానికి బాటలు చూపించడంలో యువత, మహిళలు ముందుండాలి.. యువత అందరికంటే రెండడుగులు ముందుండాలని అన్నారు. పౌరులందరి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ రోజు దేశంలో స్థిరమైన, నిర్భయ, నిర్ణయాత్మక ప్రభుత్వం ఉంది. ఇది పెద్ద కలలను సాకారం చేయడానికి కృషి చేస్తోందన్నారు. రాబోయే పాతికేళ్లలో వికసిత భారతం దిశగా అడుగులు పడాలన్నదే లక్ష్యం అన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు ఆశావహ దృక్పథంతో చూస్తోంది. నూతన సాంకేతికత ఆధారంగా పౌరులకు సేవలందుతున్నాయి. అభివృద్ధితో పాటు ప్రకృతిని కాపాడుతున్నామని ద్రౌపది ముర్ము అన్నారు. మాది ప్రజల ఆత్మవిశ్వాసం పెంచే ప్రభుత్వం.సర్జికల్ స్ట్రయిక్ ద్వారా సరిహద్దులు దాటిన ముష్కర మూకలను మట్టుబెట్టాం. ఆర్టికల్ 370 రద్దు, ట్రిబుల్ తలాక్ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం.డిజిటల్ ఇండియా దిశగా భారత్ ముందుకెళ్తోంది. సాంకేతికతను అందిపుచ్చుకొని నూతన ఆవిష్కరణలు తీసుకొస్తున్నాం. పేదల ఆలోచన స్థాయిని కూడా పెంచుతున్నాం. ఆయుష్మాన్ భారత్ వంటి మెరుగైన పథకాలు తీసుకొచ్చాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. అవినీతి రహిత వ్యవస్థలను రూపొందిస్తున్నాం. అవినీతికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగుతోంది. ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచామని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే నాటికి మన దేశం పూర్వ వైభవం, ఆధునిక కాలపు సువర్ణాధ్యాయాల అనుసంధానంతో ప్రకాశించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మానవతావాద కర్తవ్యాలను నెరవేర్చగలిగే స్వయంసమృద్ధ భారత దేశాన్ని మనం నిర్మించాలన్నారు. రానున్న పాతికేళ్లు అమృత కాలమని, ఈ కాలంలో అభివృద్ధి చెందిన భారత దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు. మనందరి కోసం, దేశంలోని ప్రతి పౌరుని కోసం మన కర్తవ్యాలను నెరవేర్చవలసిన కాలం ఇది అని తెలిపారు. నేటి నుంచి అప్పటి వరకు ఉన్న పాతికేళ్ళ సమయాన్ని అమృత కాలంగా అభివర్ణిస్తున్నారు. ఈ అమృత కాలాన్ని సద్వినియోగం చేసుకుని దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.నేడు ప్రతి భారతీయుడి ఆత్మ విశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉందన్నారు. నేడు ప్రపంచం మనల్ని చూస్తున్న తీరు అద్భుతమని తెలిపారు. గతంలో మనం ప్రపంచంపై ఆధారపడే వారమని, ఇప్పుడు ప్రపంచమే మనపై ఆధారపడుతోందని చెప్పారు. పేదరికంలేని భారత దేశాన్ని నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా సంపన్నులు కావాలన్నారు. సమాజానికి, దేశానికి దిశా నిర్దేశర చేయడానికి యువత, నారీశక్తి ముందు వరుసలో ఉండాలని తెలిపారు. కాలానికి రెండు అడుగులు ముందు నిలిచే యువత గల దేశంగా భారత దేశం ఎదగాలన్నారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌది ముర్ము రాష్ట్రపతి భవన్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో పార్లమెంటుకు చేరుకున్నారు. అక్కడ ప్రధాని మోదీ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ దన్‌కడ్ తదితరులు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బిఆర్ఎస్, ఆప్‌లు బహిష్కరించాయి.

# ఆమ్‌ఆద్మీకి ఇందిరా శోభన్ రాజీనామా

### బిఆర్ఎస్‌తో ఆప్ అంటకాగడంపై విమర్శలు



**హైదరాబాద్,జనవరి31(సమసమాజం):** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ సెర్చ్ కమిటీ ఛైర్‌పర్సన్ ఇందిరా శోభన్ ఆప్ కు రాజీనామా చేశారు. ఆ లేఖను ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు పంపారు. సీఎం కేసీఆర్ తో కేజ్రీవాల్ దోస్తీని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. సామాన్యుల పార్టీ అని చెప్పుకునే ఆమ్ ఆద్మీ.. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ తో కలిసి నడవాలని నిర్ణయించడంతో ఆప్ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చినట్లైందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ నిర్ణయాలకు కేజ్రీవాల్ వత్తాసు పలకడంతో తాను మనస్థాపానికి గురైనట్టు ఇందిరా శోభన్ వెల్లడించారు. ఖమ్మం సభకు వచ్చినప్పుడే కేజ్రీవాల్ ముందు తన సందేహాన్ని ఉంచానని ఆమె చెప్పారు. పార్లమెంట్ లో రాష్ట్రపతి ప్రసంగాన్ని బీఆర్ఎస్ తో పాటు ఆమ్ ఆద్మీ బాయ్ కాట్ చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. అంబేద్కర్ ఫోటో పెట్టుకునే కేజ్రీవాల్ రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించి ఆ పదవిని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాన్న కేసీఆర్ తో కలిసి ఈ దేశ ప్రజలకు ఏం సంకేతాలు ఇవ్వదలుచుకున్నారని కేజ్రీవాల్ ను ప్రశ్నించారు. కాంగ్రెస్ తో తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టిన ఇందిరా శోభన్.. పార్టీ రాష్ట్ర నాయకత్వం తనపై వ్యవహరించిన తీరుపట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ 2021లో రాజీనామా చేసి వైఎస్ఆర్‌టీపీలో చేరారు. కొన్ని రోజుల్లోనే ఆ పార్టీకి కూడా రాజీనామా చేసి ఆమ్ ఆద్మీలో చేరారు. తాజాగా ఆప్ కు గుడ్ బై చెప్పిన ఇందిరా శోభన్ త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టంచేశారు.

# రాష్ట్రపతి ప్రసంగంలో సమస్యలపై ప్రస్తావన ఏదీ

### ఎన్డీఎ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్

**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ ఎంపీ కే కేశవరావు (కేకే) తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని తాము విన్నామని, అందులో దేశంలోని ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రస్తావనే లేదని విమర్శించారు. దేశంలో క్రోనీ క్యాపిటలిజమ్ నడుస్తోందని, ప్రజల సొమ్మును బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టేవిధంగా పాలన నడుస్తోందని కేకే మండిపడ్డారు. ప్రభుత్వం మెచ్చిన బిజినెస్ మాగ్నెట్ గౌతమ్ అదానీ పేరుతో అదానీ చట్టం తీసుకొస్తే సరిపోతుందని ఎద్దేవా చేశారు. దేశంలో అదానీ యాక్ట్ తీసుకురమ్మని ప్రధానికి సూచన చేస్తే బాగుంటుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేకే సలహా ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపట్ల తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని కేశవరావు చెప్పారు. కేవలం నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపడానికే తాము ఇవాళ రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాగా, ఇవాళ బీఆర్ఎస్‌తోపాటు అరవింద్ కేజ్రివాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది.

# మీరు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదు

### మేము కూడా అలా కోరుకోవడం లేదు
### రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడే మీరా నీతులు చెప్పేది
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం బహిష్కరణపై ఆగ్రహం
### వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలే ఇంటికి పంపిస్తారన్న కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,జనవరి31(సమసమాజం):** మీరు రాజీనామాలు చేయాల్సిన అవసరంలేదు.. వచ్చే ఎన్నికల్లో జనమే మిమ్ములను ఇంటికి పంపిస్తారని బీఆర్ఎస్ నేతల తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానికి, రాష్ట్రపతికి, గవర్నర్‌కు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వని నిరంకుశ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రానున్న ఐదారు నెలల కోసం పదేపదే రాజీనామాలు చేస్తామని బెదరించడంలో అర్థం లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గెలిచినప్పటి నుంచి ఒక్క రోజు కూడా శాసనసభలో అడుగుపెట్టకుండా చేశారని.. అంతేకాకుండా, అసెంబ్లీ సెషన్ మొత్తం సస్పెండ్ చేసి సభకు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అంత గొప్ప మహానుభావులు మాకు రాజకీయాల గురించి, హక్కుల గురించి నీతులు చెబుతున్నారని ఎద్దేవ చేశారు. ఇప్పుడేమో ఆ పార్టీ నేతలు రాజీనామా చేస్తామని అంటున్నారు. మీరు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. మేం కోరుకోవడం లేదు.. కొద్ది నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో జనమే మిమ్మల్ని ఇంటికి పంపిస్తారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గెలిచినప్పటి నుంచి ఒక్క రోజు కూడా సభలో అడుగుపెట్టకుండా చేశారని.. అంతేకాకుండా, అసెంబ్లీ సెషన్ మొత్తం సస్పెండ్ చేసి సభకు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఇలాంటి వారు విలువల గురించి మాట్లాడుతున్నారు.

రాష్ట్రపతి ప్రసంగాన్ని బాయ్ కాట్ చేయాలంటూ బీఆర్ఎస్ ఎంపీలకు కేసీఆర్ చెప్పడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.కేసీఆర్ రాజ్యాంగానికి ఇచ్చే గౌరవానికి ఇదే నిదర్శన మన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కేసీఆర్ రాజ్యాంగాన్ని పదే పదే అవమానిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపీలను మాత్రమే కాకుండా గవర్నర్లు, ప్రధాని, రాష్ట్రపతిని కేసీఆర్ గౌరవించకపోవడం సిగ్గుచేటన్నారు. ఉపఎన్నికల్లో గెలిచిన ఈటలను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా చేసిన బీఆర్ఎస్.. తమకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేస్తామనడం చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని.. ప్రజలే వారిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వంకు గవర్నర్ మధ్య వివాదం చిలికి చిలికి గాలివానగా మారిన సంగతి తెలిసిందే. చివరికి ఈ వివాదాన్ని హైకోర్టుకు తీసుకెళ్లింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే. గవర్నర్ తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజ్యాంగ సంక్షోభం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అటు పార్లమెంట్ అఖిలపక్షంలోనూ బీఆర్ఎస్ పార్టీ తన వాదన బలంగా వినిపించే ప్రయత్నం చేసింది. రెండు వైపులా ప్రశ్నలకు ప్రశ్నలే సమాధానం కావడంతో చివరకు కోర్టు దాకా వెళ్లారు. తమిళిసైపై న్యాయపరమైన యుద్ధానికి దిగిన కేసీఆర్ ప్రభుత్వం.. కొన్ని గంటల వ్యవధిలోనే అనూహ్యంగా ఆ నిర్ణయాన్ని ఉపసంహ రించుకుంది.

# రాజధానిపై ఏం చేసినా చట్టబద్ధత ఉండాలి



> జగన్ చేసిన వ్యాఖ్యలు సున్నితమైన అంశం
> పోలవరంపై కేంద్ర,రాష్ట్రాల తీరు దారుణం
> మాజ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్

**అమరావతి,జనవరి31(సమసమాజం):** ఏపీ మూడు రాజధానులపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే.. కాబోయే రాజధాని విశాఖకు రావాలని ఇన్వెస్టర్లను సీఎం వైఎస్ జగన్ కోరడంపై పెద్ద చర్చే నడుస్తోంది. ఈ వ్యాఖ్యలను న్యాయ నిపుణులు తప్పబడుతుండగా.. మేథావులు, రాజకీయ ప్రముఖులు ఘాటుగా స్పందిస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రముఖులు స్పందించగా.. తాజాగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. జగన్ వ్యాఖ్యలపై అసలు స్పందించనంటూనే రియాక్ట్ అయ్యారు. రాజధానిపై ఏం చేసినా చట్టబద్ధత ఉండాలని.. జగన్ చేసిన వ్యాఖ్యలు సున్నితమైన అంశమన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశం కాబట్టి తాను స్పందించనని ఒక్కమాటతో ముగించేశారు. ఇదే ప్రెస్‌మీట్ వేదికగా పలు విషయాలు ఉండవల్లి పంచుకున్నారు. 'పోలవరం ప్రాజెక్టుపై కేవీపీ దాఖలు చేసిన పిల్‌లో నేను ఇంప్లీడయ్యాను. 2017 నుంచి విచారణకు కోర్టులో రాలేదు. చీఫ్ జస్టిస్ నాట్ బిఫోర్ మీ అని విచారణ నుంచి తప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్ట్‌పై కౌంటర్ ఫైల్ చేయలేదు' అని ఉండవల్లి మీడియాకు వెల్లడించారు. 'ప్రాజెక్ట్ డయా ఫ్రం వాల్ ఉందో.. లేదో తెలియట్లేదు.. కొట్టుకుపోయిందని కూడా వార్తలు వస్తున్నాయి. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే డిజైన్లో లోపాలు ఉన్నాయా అనేది చూడాల్సి వస్తుంది. రూ. 35 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చి పోలవరం మెయిన్ డ్యాం నిర్మాణం అవ్వకుండా ప్రాజెక్ట్ అయిపోయిందని ఎలా చెబుతారు..?. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి పోలవరం ప్రాజెక్ట్‌పై కౌంటర్ దాఖలు చేయలేదు. కోర్టు మా వాదనలు వింటే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఫేవరబుల్ ఆర్డర్ వస్తుంది' అని మీడియాకు ఉండవల్లి వివరించారు.

# 3న గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు

### నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి31(సమసమాజం):** తెలంగాణ బడ్జెట్ సమావేశాల నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉభయసభలను ఉద్దేశించి శుక్రవారం మధ్యాహ్నం 12:10 గంటలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అసెంబ్లీలో ప్రసంగించనున్నారు. అయితే గత సమావేశాల కొనసాగింపుగానే నోటిఫికేషన్ జారీ అయింది. గతంలో 3న సమావేశాలు ప్రారంభించి అదే రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం భావించింది. మారిన షెడ్యూల్ మేరకు 3న గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తరవాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఉంటుంది. వీనిపై సిఎం కెసిఆర్ సమాశానం ఇవ్వడం ఆనవాయితీ. ఆ తరవాతనే బడ్జెట్ ప్రవేశ పెడతారు.



## రెండో టీ20 పిచ్ క్యూరేటర్‌పై వేటు



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 టెస్టు మ్యాచ్‌ను తలపించింది. బ్యాటర్లు పరుగులు చేసేందుకు చెమటోడ్చారు. ఇరు జట్లలో భారీ హిట్టర్లు ఉన్నా ఒక్క సిక్స్ కూడా కొట్టలేకపోయారు. ఫోర్లు కూడా అంతంతమాత్రమే. దీంతో మ్యాచ్ అనంతరం పిచ్‌పై చాలా విమర్శలు వచ్చాయి. ఇలాంటి పిచ్‌లు తయారు చేయడమేంటని టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో పాటు కివీస్ జట్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే లక్నో ఏకనా స్టేడియం పిచ్ క్యూరేటర్‌పై వేటు వేసినట్లు ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. క్యూరేటర్‌పై అయితే వేటు వేశారు కానీ.. ఈ విషయంలో అసలు నిందించాల్సింది మాత్రం టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అని తాజాగా వస్తున్న వార్తలను బట్టి తెలుస్తోంది. నిజానికి ఈ మ్యాచ్ కోసం క్యూరేటర్ నల్ల మట్టితో చేసిన రెండు పిచ్‌లను రూపొందించాడట. అయితే మ్యాచ్‌కు మూడు రోజుల ముందు టీమిండియా మేనేజ్‌మెంట్ సూచన మేరకు ఎర్ర మట్టి పిచ్ తయారు చేయాల్సి వచ్చిందని తెలుస్తోంది. సమయం తక్కువగా ఉండటంతో పిచ్ సరిగా కుదరలేదని సమాచారం. దీంతో టీ20 మ్యాచ్‌కు అసలు పనికి రాని పిచ్ తయారైంది. ఈ పిచ్ పూర్తిగా స్పిన్‌కు అనుకూలించింది. మ్యాచ్‌లో మొత్తం 39.5 ఓవర్లు పడగా.. అందులో 30 ఓవర్లు స్పిన్నర్లే వేశారు. మొత్తంగా కేవలం 200 రన్స్ మాత్రమే వచ్చాయి. అసలు ఈ పిచ్ టీ20లకు పనికి రాదని మ్యాచ్ తర్వాత పాండ్యా స్పష్టం చేశాడు.దీంతో ఇప్పటి వరకూ ఉన్న క్యూరేటర్‌ను తీసేసి గ్వాలియర్‌కు చెందిన సంజీవ్ అగర్వాల్‌ను నియమించారు. మార్చి నుంచి ఐపీఎల్ జరగనున్న నేపథ్యంలో ఆ సమయానికి లక్నో పిచ్‌ను మెరుగ్గా చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు న్యూజిలాండ్ తో మూడు టీ20ల సిరీస్ ను 1-1తో సమం చేసిన టీమిండియా నిర్ణయాత్మక మూడో టీ20ని బుధవారం (ఫిబ్రవరి 1) అహ్మదాబాద్ లో ఆడనుంది.

# ఆధ్యాత్మిక యాత్రతో బిజీ అయ్యాడు కోహ్లీ






ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆధ్యాత్మిక యాత్రతో బిజీ అయ్యాడు. భార్య అనుష్క, కూతురు వామికాతో కలిసి స్వామీజీలను కలుస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకుంటున్నాడు. తాజాగా రిషికేష్‌లోని ఓ ఆశ్రమానికి వెళ్లాడు. రిషికేష్‌లోని స్వామి దయానంద్ గిరి ఆశ్రమంలో విరాట్ కనిపించాడు. అక్కడి బ్రహ్మలిన్ దయానంద్ సరస్వతి సమాధిని సందర్శించాడని, ఆ తర్వాత గంగా ఘాట్‌లో గంగా హారతిలోనూ విరాట్ పాల్గొన్నాడని ఆశ్రమం పీఆర్వో గుణానంద్ రాయల్ వెల్లడించారు. రెండు రోజులుగా వీళ్లు ఆశ్రమంలోనే ఉన్నారు. కోహ్లీ, అనుష్కతో పాటు వాళ్ల యోగా ట్రైనర్ కూడా వెంట ఉన్నారు. మంగళవారం (జనవరి 31) ఉదయం ఆశ్రమంలో నిర్వహించే భండారా అనే ఆధ్యాత్మిక కార్యక్రమంలోనూ వీరు పాల్గొన్నారు. ఈరోజు రాత్రి కూడా కోహ్లీ ఫ్యామిలీ ఆశ్రమంలోనే ఉండనుంది. ఇటీవలే కోహ్లీ, అనుష్క బృందావన్‌లోని ఆశ్రమానికి కూడా వెళ్లారు. అక్కడ శ్రీ పరమానంద ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడికి వెళ్లి వచ్చిన తర్వాతే శ్రీలంకతో సిరీస్ ఆడాడు. ఆ సిరీస్‌లో విరాట్ రెండు సెంచరీలు బాదిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ చెలరేగాలని భావిస్తున్న కోహ్లీ.. ఆ కీలకమైన సిరీస్ కు ముందు రిషికేష్ ఆశ్రమానికి వెళ్లాడు. ఫిబ్రవరి 9 నుంచి ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్ కోసం బుధవారం (ఫిబ్రవరి 1) ఆస్ట్రేలియా జట్టు ఇండియా రానుంది. నాగ్‌పూర్‌లో 9వ తేదీని మ్యాచ్ ప్రారంభం వరకూ బెంగళూరులోనే ఉండి ప్రాక్టీస్ చేయనుంది.

## రన్ అవుట్ కు నేనే కారణం

ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రాగా ఆతిథ్య టీమిండియాతో ప్రస్తుతం టి20 సిరీస్ ఆడుతోంది అన్న విషయం తెలిసిందే. టీ20 సిరీస్ లో భాగంగా మొదటి మ్యాచ్ లో ఓడిపోయిన టీమ్ ఇండియా జట్టు రెండవ మ్యాచ్ లో మాత్రం అద్భుతంగా పుంజుకుని విజయం సాధించి ఇక సిరీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది అని చెప్పాలి. అయితే రెండో టి20 మ్యాచ్ లో భాగంగా మొదట అటు న్యూజిలాండ్ జట్టును కేవలం 99 పరుగులకు మాత్రమే కట్టడం చేసింది. స్వల్ప టార్గెట్ కావడంతో ఎంతో అలవోకగా విజయం సాధిస్తుంది అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని రీతిలో అటు న్యూజిలాండ్ బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 99 పరుగుల స్వల్ప టార్గెట్ ఛేదించడానికి టీమిండియా చెమటోడ్చాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పాలి. ఇదిలా ఉంటే న్యూజిలాండ్తో జరిగిన రెండవ టి20 మ్యాచ్ లో వాషింగ్టన్ సుందర్ రన్ అవుట్ ఎంత చర్చనీయాంశంగా మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏకంగా కొంతమంది వాషింగ్టన్ సుందర్ అభిమానులు అయితే సూర్య కుమార్ కావాలనే వాషింగ్టన్ సుందర్ ను రన్ అవుట్ అయ్యేలా చేశాడు అంటూ విమర్శలు గుప్పించడం కూడా చేశారు అని చెప్పాలి. కానీ పరుగుకు ప్రయత్నించి చివరికి అటు వాషింగ్టన్ సుందరు రన్ అవుట్ అయ్యే పరిస్థితిని తీసుకువచ్చాను అంటూ తన తప్పును అంగీకరించాడు సూర్య కుమార్ యాదవ్. అయితే సాధారణంగా ఏ బ్యాట్స్మెన్ కూడా ఇలా తన తప్పును ఒప్పుకోడు. కానీ సూర్యకుమార్ తనదే తప్పు అంటూ ఒప్పుకోవడంతో ప్రస్తుతం సుందర్ అభిమానుల సైతం అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.




# సమంత కట్టుకున్న చీర ఆకట్టుకుంది




నాగ చైతన్యతో విడిపోయిన తర్వాత సమంత ఇప్పుడు సినిమాల విషయంలో మరింత దూకుడుగా ఉంటున్నారు. అందులో భాగంగా ఆమె తాజాగా నటించిన లేటెస్ట్ సినిమా యశోద . ఈ సినిమా నవంబర్ 11న విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమంత నటిస్తోన్న మరో సినిమా శాకుంతలం . పౌరాణికం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. గుణ శేఖర్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమాను నీలిమా గుణ, దిల్ రాజు సంయుక్తంగా నిర్మించారు. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలవుతున్న సంగతి తెలిసిందే. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందించిన పౌరాణిక ప్రేమ కావ్యం 'శాకుంతలం'. ఈ మూవీ ప్రమోషన్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. అందులో భాగంగా విడుదలైన మూవీ ట్రైలర్, 'మల్లికా మల్లికా..' సాంగ్ సోషల్ మీడియాలో అందర్నీ ఆకట్టుకుంది. అయితే ఇప్పుడు శాకుంతలంలో సమంత డ్రెస్సింగ్, నగలు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా శాకుంతలం గురించి సమంత గురించి ఆసక్తికర విషయం ఒకటి ఇప్పుడ్డు ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఆమె కట్టుకున్న చీర.. వేసుకున్న నగలు ధరలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. పౌరాణిక చిత్రం ఈ లో సమంత ధరించిన చీర, నగలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. సమంత క్యారెక్టర్ కోసం హైదరాబాద్‌కి చెందిన వసుంధర డైమండ్ రూఫ్ వారు ప్రత్యేకంగా నగలు డిజైన్ చేశారట. ఆమె ధరించిన నగల ధర ఏకంగా 93 కోట్ల రూపాయిలు అని తెలుస్తోంది. అలాగే ఈ కోసం సామ్ ఏకంగా 30 కిలోల బరువుండే శారీ కట్టుకోగా.. ఆ చీరతో ఏడు రోజుల పాటు సమంత షూట్ చేశారట. ఈ సినిమా విడుదల తేదిని ప్రకటించింది టీమ్. ఈ సినిమాను ఫిబ్రవరి 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించి టీమ్ అధికారిక ప్రకటించింది. ఇక ఇదే రోజున విశ్వక్ సేన్ ధమ్కీ, ధనుష్ సర్ మూవీ, వినరో భాగ్యము విష్ణు కథ, యాంట్ మెన్, మైదాన్ సినిమాలు విడుదలకానున్నాయి.



# లాంఛనంగా నాని 30 ప్రారంభం

నాచురల్ స్టార్ నాని లేటెస్ట్ మూవీ అంటే సుందరానికీ మూవీ ఆ మధ్య విడుదలై ఓకే అనిపించుకున్న సంగతి తెలిసిందే. కంటెంట్ బాగున్న ఎందుకో పెద్దగా కనెక్ట్ కాలేదు జనాలకు. దీంతో కలెక్షన్స్ అనుకున్న రేంజ్‌లో రాలేదు. ఇక గత యేడాది నాచురల్ స్టార్ నాని హీరోగా వచ్చిన ' శ్యామ్ సింగరాయ్ తో మంచి సక్సెస్ అందుకున్నారు నాని. అంతకు ముందు నాని నటించిన రెండు చిత్రాలు 'వీ', 'టక్ జగదీష్' సినిమాలు ఓటీటీ వేదికగా విడుదలై పరవాలేదనిపించాయి. ఇక లేటెస్ట్‌గా నాని కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తో 'దసరా' అనే ఓ మాస్ యాక్షన్ సినిమాను చేస్తోన్నసంగతి తెలిసిందే . కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో నాని ధరణి పాత్రలో నటిస్తున్నారు. కీర్తి సురేష్ వెన్నెలగా కనిపించనుంది. సింగరేణి నేపథ్యంలో భారీగా వస్తోన్న ఈ చిత్రాన్ని మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ కానుంది. దసరా విడుదలకు రెడీ అవుతుండడంతో నాని కొత్త సినిమాను ప్రారంభించారు. నాని కెరీర్‌లో 30వ సినిమాగా వస్తోన్న ఈ మూవీని కొత్త దర్శకుడు శౌర్యవ్ డైరెక్ట్ చేయనున్నారు. టీజర్ మాత్రం మామూలుగా లేదని అంటున్నారు నెటిజన్స్. ఊరమాస్ రెస్పాన్స్ వస్తోంది. యూట్యూబ్‌లో తెలుగు టీజర్ ఇప్పటికే 5 మిలియన్ పైగా వ్యూస్‌తో అదరగొడుతోంది. నాని యాక్టింగ్, కెమెరా వర్క్, బ్యాగ్రౌండ్ స్కోర్ ఓ రేంజ్‌లో ఉన్నాయని అంటున్నారు. ముఖ్యంగా కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఇరగదీశాడని.. సినిమా బ్లాక్ బస్టర్ అని అంటున్నారు. ప్యాన్ ఇండియా స్థాయిలో ఈ టీజర్‌ను ఐదు భాషల్లో రిలీజ్ చేస్తే.. అన్ని భాషల్లోను అదిరింది రెస్పాన్స్. ముఖ్యంగా నాని మాస్ స్టైల్ యాక్షన్ సీన్స్, రస్టిక్ విజువల్స్ బాగున్నాయని అంటున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌పై రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం నాని మేకోవర్ అదిరిందని.. కొత్త దర్శకుడు ఇలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేయడం బాగుందన్నారు. ముఖ్యంగా టీజర్‌లో లాస్ట్ షాట్ తోప్ అంటూ.. దర్శకుడికి ఆల్ ది బెస్ట్ శ్రీకాంత్ అంటూ ట్వీట్ చేశారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ ఫోటోగ్రఫీ. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మార్చి 30న దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in